# కర్నూలు | నంద్యాల వార్త

18 జూన్ 2025 | బుధవారం | పేజీలు 4


## ఉచితంగా ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవచ్చు : జిల్లా కలెక్టరు



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి**
ఆధార్ బయోమెట్రిక్ అప్‌డేట్‌కు సంబంధించి 5సంవత్సరాలు, 15సంవత్సరాలు దాటిన పిల్లలు తప్పనిసరిగా బయెమెట్రిక్ అప్‌డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5సంవత్సరాల నుంచి 7సంవత్సరాలు, 15సంవత్సరాల నుంచి 17సంత్సరాల మధ్య ఉన్న వారు తప్పనిసరిగా ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలన్నారు. 5సంవత్సరాలు, 15సంవత్సరాల వయసు వారు ఉచితంగా బయెమెట్రిక్ చేసుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా పదవతరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పోటీపరీక్షలు రాసే అవకాశమున్న నేపథ్యంలో తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్‌డేట్ చేసుకునేలా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. 7సంవత్సరాలు, 17సంవత్సరాలు దాటిన వారు రూ.100 రుసుము చెల్లించి ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడానికి అవసరమైన శిక్షణను ఎస్‌విఆర్ ఇంజనీరింగ్‌లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను ఆదేశించారు. అప్పుడే పుట్టిన నవజాత శిశువులు ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయిన వెంటనే తాత్కాలిక జనన ధృవీకరణ పత్రం అందేలా చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్‌హెచ్‌ఓను కలెక్టర్ ఆదేశించారు. స్త్రీశిశుసంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖల సమన్వయంతో పుట్టినశిశువు నుంచి 5సంవత్సరాల వరకు వివరాల్లో వ్యత్యాసాలు లేకుండ చూడాలన్నారు. ఆధార్ కేంద్రాల నిర్వహణ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఎల్‌డిఎంను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ శివారెడ్డి, జిఎస్‌డబ్ల్యుఎస్ సమన్వయకర్త ఖాదర్, ఆధార్ రీజినల్ కార్యాలయ సిబ్బంది దామోదర్, ఎల్‌డిఎం రవీంద్రకుమార్, డిఇఓ జనార్ధనరెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి, డిఎంఅండహెచ్‌ఓ వెంకటరమణ, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలిగా..
## మారిన జిల్లా కలెక్టర్

- మోడల్ స్కూల్ ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి**
పాఠశాలలకు అవసరమైన మౌళిక సదుపాయాలను కల్పిస్తామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. ఆమె మంగళవారం పాణ్యం మండలం సుగాలిమెట్ట ఏపి మోడల్‌స్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయు రాలిగా మారి విద్యార్థులకు ఇంగ్లీషును బోధించారు. మోడల్ పాఠశాలలోని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ పాఠశాలలోని సౌకర్యాలు, సమస్యలు, తదితరవాటిని అడిగి తెలుసుకున్నారు. మంచినీరు, అప్రోచ్ రోడ్డు సమస్యను ప్రదానోపాధ్యాయులు కలెక్టరుకు తెలియజేయగా మంచినీరు, సిసిరోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులు, హాజరైన వారి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రయోగశాలలో పరికరాలు ఉన్నాయా, లేదా అన్నది ఆరా తీశారు. పాఠశాలతో పాటు పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.. పదవతరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉపాధ్యాయురాలిగా మారి ఇంగ్లీషు పాఠ్యాంశాలపై ఎలా ఆలోచించాలి, భవిష్యత్‌లో పోటీపరీక్షలకు ఎలా సిద్ధం కావాలి అన్న అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ ఆహారపదార్థాలను పిల్లలకు తినిపించారు. వంటగది, స్టోర్‌రూంలో నిల్వ ఉన్న సరుకుల నాణ్యతను పరిశీలించారు. మెనుప్రకారం విద్యార్థులకు ఆహారపదార్థాలు అందించాలని సూచించారు. ఏపిమోడల్ స్కూల్‌లో ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తేవాలని



## నాడు వెట్టిచాకిరి.. నేడు శ్రమదోపిడీ..!

- కార్పొరేట్‌కు అనుకూలంగా చట్టాల మార్పు
- కార్మికుల కడుపుకొట్టి బడాబాబులకు బాసట
- రక్తార్పణతో సాధించిన చట్టాల్లో మార్పులు
- ఎన్‌డిఏ కూటమి రాష్ట్రాల్లో అమలు ఝురూ
- జూలై 9న దేశవ్యాప్త సమ్మెకు పిలుపు





**వేలు వందల సంవత్సరాల నుంచి కొనసాగిన వెట్టిచాకిరి నుంచి విముక్తి సాధించిన చట్టాలను కేంద్రరాష్ట్రప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయి. తరతరాలుగా కొనసాగిన వెట్టిచాకిరికి, అసంబద్ధ పనిగంటలకు వ్యతిరేకంగా ఎన్నో ఉద్యమాలు కొనసాగాయి. ఎందరో మహానుభావులు ప్రాణత్యాగం చేశారు. కార్మిక వ్యతిరేక దోపిడీకి వ్యతిరేకంగా ఎన్నో మరెన్నో ఉద్యమాలు జరిగాయి. అయినా పెత్తందార్లు, పెట్టుబడిదారుల కనుసన్నల్లో నడిచే ప్రభుత్వాలు కరుణించలేదు. అయితే కార్మిక మహోద్యమం తీవ్రరూపం దాల్చి చికాగోనగరంలో విస్ఫోటనం అయింది.**

**కర్నూలు, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి :**
1886సంవత్సరంలో కార్మికులకు 8గంటల పని విధానం కోసం వీరోచిత పోరాటాలు చేశారు. చికాగో పోరాటంలో అనేకమంది వీరోచిత పోరాటాలు చేశారు. వీరుల రక్తం ఏరులై పారింది. ఫలితంగా కార్మికుల వెట్టిచాకిరికి విముక్తి లభించింది. అదే 8గంటల పనిదినానికి అంకురార్పణ జరిగింది. తర్వాత 1919లో ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌ఓ)ను ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఐఎల్‌ఓ కార్మిక రక్షణ, హక్కుల సంరక్షణకోసం 44 కార్మిక చట్టాలను రూపొందించింది. 1947 స్వాతంత్ర్యం సాధించిన భారత్ కార్మిక చట్టాలను తమ దేశంలో అమలు చేస్తామని చెప్పింది. 8గంటల పనిదినాలు, కనీసవేతనం, సమానవేతనం, ఇతరర్త సమస్యలపై కంపెనీ యాజమానులకు నోటీసులిచ్చి సమ్మెకు వెళ్లే స్వేచ్ఛను కల్పించింది. అయితే మోదీ నాయకత్వంలో ఎన్‌డిఏ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాచే వ్యతిరేక చట్టాలను అమలులోకి తెచ్చింది. ఐఎల్‌ఓలోని 44 కార్మిక చట్టాలను రద్దు చేసింది. కేవలం నాలుగు లేబర్‌కోడ్‌లను అమలులోకి తెచ్చింది. ఇంతవరకు కార్మికసంక్షేమం కోసం అమలులో ఉన్న చట్టాలన్నింటినిని తృణపాయంగా తుంగలో తొక్కింది. 8గంటల నుంచి 12గంటలకు పనిగంటలు పెంచడాన్ని కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కేంద్రం కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్నదని అంటూ రూ.10వేలు, 15వేలకు ఉద్యోగాలు చేసే యువత శ్రమను దోచుకుంటున్నదని విమర్శిస్తున్నారు. నాలుగుకోడ్‌లను అమలుచేస్తుందా, ఈ కోడ్‌ల ప్రకారం 15వేల జీతం మించిన వారు కార్మికులు కారు ఉద్యోగులు వీరికి సమ్మెచేసే హక్కులేదు. వీరు కార్మికులు కారు. వందమంది కార్మికులుంటేనే సమ్మె చేసే హక్కు ఉంటుంది. జీతాలు ఇతరత్రా సమస్యలుంటే నెలరోజుల ముందుగానే నోటీసులు ఇవ్వాలి. సమ్మెకాలానికి జరిగే నష్టానికి కార్మికులే బాధ్యత వహించాలి. ఇలాంటి కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు చేస్తున్న మోదీ సర్కారుపై కార్మికసంఘాలు భగ్గుమంటున్నాయి. ఇప్పటికే బిజెపి పాలిత ప్రాంతాల్లో ఈ కార్మిక వ్యతిరేక చట్టాన్ని అమలు చేస్తున్నాయి. అంతేకాకుండ ఎన్‌డిఏ భాగస్వామ్య పక్షాలు అధికారంలో ఉన్న ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో అమలుకు ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో కేబినేట్ సమావేశం ఆమోద ముద్రవేసింది.


• వివరాలు 2లో


## చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం

- ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి



**ఆదోనిలీగల్, జూన్17, ప్రభాతవార్త;**
మనిషి జీవితంలో విద్య తరగని ఆస్తి అని, విద్యార్థులకు చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని ఆదోని ఎమ్మెల్యే డా.పార్థసారథి పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆదోని పట్టణంలోని కంట్రోల్ రూం సమీపంలో ఉన్న బాలికల కళాశాల వసతి గృహం, బాలుర కళాశాల వసతిగృహాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఎస్‌డబ్ల్యూఓ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. నేడు కూటమి ప్రభుత్వంలో అత్యధికంగా హాస్టళ్ల అభివృద్ధికి నిధులు వచ్చాయన్నారు. ప్రస్తుతం బాలికల కళాశాల మరమ్మతుల నిమిత్తం రూ.32 లక్షలు, బాలుర వసతిగృహం మరమ్మతుల కోసం నిధులు మంజూరైనట్లు చెప్పారు. విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ లోకేశ్వరి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ, ఏఈ, వార్డెన్లు సిద్ధప్ప, నాగమద్దయ్య, కవిత, సమీకృత బాలికల హాస్టల్ వార్డెన్ స్వామి, దేవి, సరస్వతి, కౌన్సిలర్ చిన్న, బీజేపీ నాయకులు మధుసూదన్‌శర్మలతో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యోగాంధ్ర ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి బిసి

- మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడనాగేశ్వరరావు



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి**
విశాఖలో రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగాదినోత్సవం యోగాంధ్ర 2025 కార్యక్రమ ఏర్పాట్లను మంగళవారం రాష్ట్ర రోడ్లుభవనాలు పెట్టుబడులు మౌలిక సదుపాయాలశాఖ మంత్రి బిసి. జనార్ధనరెడ్డి పర్యవేక్షించారు. విశాఖకు మంత్రి చేరుకున్న సందర్భంగా నోవాహోటల్‌లో యలమంచిలి టిడిపి ఇంచార్జి, ఏపి రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రగడనాగేశ్వరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

## మహిళల ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించండి

-జిల్లా కలెక్టరు రాజకుమారి గణియా



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి**
మెప్మా ఆధ్వర్యంలో మహిళలన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టరు జి.రాజకుమారి మెప్మా పడి, మున్సిపల్‌కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుంచి కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు, మెప్మా అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలన అధిగమించాలని మున్సిపల కమీషనర్లను ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో ఈ ఏడాది త్రైమాసిక లక్ష్యం 221 యూనిట్లను నెలకొల్పేందుకు మున్సిపల్ కమీషనర్లు శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా మహిళల జీవనోపాధి, ఆర్థికస్వావలంబనకు తోడ్పాటు అందించి ప్రోత్సహించాలన్నారు. ఓఎన్‌డిసి సైట్‌లో స్వయంసహాయక సంఘాల మహిళలు విక్రయించే ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో కూడ ప్రత్యేక శ్రద్ద చూపాలని కలెక్టర్ సూచించారు.

## డిప్యూటి ఎంపీడిఓగా ఎం సులోచన బాధ్యతలు



**పాములపాడు రూరల్, జూన్ 17, ప్రభాతవార్త:**
పాములపాడు డిప్యూటి ఎంపీడిఓగా ఎం సులోచన మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె గతంలో దొర్నిపాడులో విధులు నిర్వహిస్తు బదిలీపై పాములపాడుకు వచ్చారు. ఆమె మాట్లాడుతూ పంచాయితీ కార్యదర్శుల సహకారంతో గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి అందరి సహకారంతో ముందుకెళ్తామని తెలిపారు.

## మార్పులతో.. నగర రూపురేఖలు మార్చాలి : మంత్రి టీజీ భరత్

: ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలపై సమీక్ష ..
: అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి ..
: బ్యానర్లు, పోస్టర్లు అతికించడం మానుకోకపోతే కేసులు



**కర్నూలు జూన్ 17, ప్రభాతవార్త :**
మంగళవారం నగర రూపురేఖలు మార్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టి, కర్నూలును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా గుత్తేదారులతో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లెస్‌లకు 5 కంటే ఎక్కువ పోవద్దని సూచించారు. 5 కంటే ఎక్కువ లెస్‌లకు టెండర్ వేసిన పనులపై, క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేశాకే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా పనులు దక్కించుకుని ప్రారంభించకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ అధికారులతో, ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడారు. నగరాన్ని సుందరంగా, అందంగా ఉండాలంటే పట్టణ ప్రణాళిక సిబ్బంది పర్యవేక్షణ చాలా కీలకమైనదన్నారు. ఆక్రమణలు ఉపేక్షించొద్దని, దీనిపై పైస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వెండర్స్ జోన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల రహదారులపై తోపుడు బండ్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి వ్యాపారులు ఎంతమంది ఉన్నారో, అనుమతులు ఎంత మంది తీసుకున్నారో వంటి వివరాలను వారంలోగా తనకు అందజేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు. రహదారులపై, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు జరిమానాతో వినకపోతే, కేసులు నమోదు చేసేందుకు వెనకాడొద్దని స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ఆక్రమణలు తక్షణమే తొలగించాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్వేషించి వెండర్ జోన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ప్రణాళిక రూపొందించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జీ ఎస్‌ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, కార్పొరేటర్ పరమేష్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు కంటితుడుపు జీతాలు..!?

: పాఠ్యపుస్తకాల వ్యాపారాలపై నిఘా ఉంచని అధికార యంత్రాంగం
: విచ్చలవిడిగా ఫీజుల మోత ప్రవేట్ పాఠశాలలో పుస్తకాల పేరుతో దోపిడి
: ఇష్టారాజ్యంగ వ్యవహరిస్తున్న ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం
: నిరుపేద విద్యార్థులకు దూరమవుతున్న కార్పోరేట్ విద్యా
: విద్యాశాఖలో ఎన్ని మార్పులు జరిగినా తీరు మారని ప్రవేట్ యాజమాన్యం

**విద్యార్థుల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు కష్టపడి రూపాయ రూపాయ దాచిపెట్టుకోని తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుతూ బావితరాల భవిష్యత్‌ను తీర్చిదిద్దే విదంగా తల్లిదండ్రుల కలలను ఆశయాలను విద్యపేరుతో దోపిడి చేస్తున్న ప్రవేట్ పాఠశాలల నిర్వహణపై అధికార యంత్రాంగం చూసిచూడన్నట్లు వ్యవహరించి వారిచే మాములకు అలవాటు పడుతూ విద్యాదోపిడి చేస్తున్న పాఠశాలలపై నిఘా ఉంచాల్సిన విద్యాశాఖ అధికారులు కనుచూపు మేర కనిపించడం లేదు.**

**ఆత్మకూరు, జూన్17, ప్రభాతవార్త:**
పేదవారికి కార్పోరేట్ విద్యా దూరమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించిన్నప్పటికి గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు రోజు ఒక ప్రవేట్ పాఠశాల పుట్టుకోస్తున్నాయి. ప్రవేట్ పాఠశాలలో పుస్తకాల దోపిడి, స్కూలు యూనిఫామ్, బెల్టు, టైలతో పాటు అడ్మిషన్ ఫీజులు, ఇతర మౌళిక సదుపాయాలు కల్పిస్తామని వేలకు వేల రూపాయాలు అధిక ఫీజులు వసూలు చేస్తూ దోపిడి రాజ్యంగ విద్యను కొనుకోని చదవాల్సిన పరిస్థితి నెలకొందని చెప్పవచ్చు. కొందరి పేదరికంలో నలుగుతున్న విద్యార్థుల భవిష్యత్‌లో మంచి చదువు ఉన్న కార్పోరేట్ తరహాలో చదివించుకునే స్థితిలో తల్లిదండ్రులు ఉన్నప్పటికి పేదరికంలో నలుగుతున్న కుటుంబాలకు విద్యా దూరమవుతుంది. 2025 - 26 విద్యా సంవత్సరానికి ప్రవేట్ పాఠశాలలో సంవత్సరానికి ఒక్కసారి ఫీజుల దోపిడి పాఠ్యపుస్తకాల అమ్మకాలు ఉపందుకున్నాయి. పాఠశాలలోనే ఇలాంటి అని జరుగుతున్న విద్యాశాఖ అధికారులు మౌనం పాటించడం ఎంత వరకు సరైంది. కొన్ని పాఠశాలలకు ప్రవేట్ విద్యార్థులకు ఆడుకునేందుకు ప్లేగ్రౌండ్‌లు, మరుగుదొడ్లు, విద్యార్థులకు సరిపడ మరుగుదొడ్లు కూడా లేని పరిస్థితి ఉంది. మరికొన్ని పాఠశాలలో కార్పోరేట్ తరహాలో బస్సులు ఏర్పాటు చేసుకోని విద్యార్థుల రాకపోకలకు మరో అధిక పీజులు వసూలు చేస్తున్నారు. ఒక విద్యార్థిని సంవత్సరానికి చదివించాలంటే రూ.60వేలకు పైగా ఖర్చు వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రవేట్ పాఠశాలల యాజమాన్యలపై అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని పాఠశాలలో మౌళిక సదుపాయాలు లేకపోయిన ఆటోలను పెట్టుకోని విద్యార్థులను ప్రవేట్ పాఠశాలలకు తీసుకోని రావడం జరుగుతుంది. ఎటూ చూసిన విద్యార్థి చదువుకోసం వేలకు వేల రూపాయాలు ఖర్చు పెడితేనే ఆ సంవత్సరం విద్యార్థులకు ముందుకు వెల్లడం కష్టాంతారంగా మారడం జరుగుతుంది. ఏదిఏమైన్నప్పటికి కార్పోరేట్ తరహాలో విద్యను వ్యాపార రంగాలుగా మలుచుకుంటున్న ప్రవేట్ పాఠశాలలోపై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన సమయం అసన్నమైన్నటికి ఇటూ వైపు కన్నెతికూడా చూడడం లేదంటూ విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**ప్రవేట్ పాఠశాల ఉపాధ్యాయులకు కంటితుడుపు జీతాలు...!?**
పొట్ట కూటి కోసం కోటి విద్యలు అనే విషయం అందరికి తెలిసిందే ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థుల జీవితాలు తీర్చిదిద్దుతూ వారి భవిష్యత్‌కు బాటలు వేస్తూ ముఖంలో చిరునవ్వు, మనుషులో దుంఖం ఉంచుకోని ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు రాకపోయిన మేము చదివిన చదువుతో పది మందికి ఉపయోగపడలనే ఆశయంతో ప్రవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కంటి తుడుపు జీతాలు ఇస్తూ చేతులు దులపుకుంటున్న ప్రవేట్ యాజమాన్య పాఠశాలలు అని చెప్పవచ్చు. ప్రస్తుతం జీవనం కోసం నిత్యావసర సరుకులు, రాకపోకలు ఇతర కుటుంబ పోషణ కోసం కనీస వేతనం కూడా దక్కడం లేదు. కేవలం రూ.3వేల నుంచి రూ.5వేల లోపు జీతాలు ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారు. ప్రస్తుతం ప్రవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులకు కనీస వేతనం రూ.10వేలు ఇచ్చి ఉపాధ్యాయుల వృత్తిని కాపాడుకోవాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు కోరుతున్నారు. ప్రవేట్ పాఠశాలలో చేస్తున్న దోపిడి కన్న పది మందికి చదువు చెప్పే ఉపాధ్యాయులకు కనీస వేతనం రూ.10వేలు అమలు చేసే విదంగా ప్రవేట్ పాఠశాలల యాజమాన్యలు చొరవ తీసుకునే విదంగా ప్రభుత్వం దృష్టి సారించాలని పలు ప్రజాసంఘాల నాయకులు ప్రవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు మద్దతు తెలియజేస్తున్నారు.

## విష ప్రచారం చేయడం మానుకో జగన్..

- కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి నేర్చుకో
- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్

**ఆలూరు, జూన్17, ప్రభాతవార్త;**
కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మానుకోవాలని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ సూచించారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి జగన్‌మోహన్‌రెడ్డి నేర్చుకోవాలన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా రూ.13 వేలు చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే అంతమంది పిల్లల తల్లుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రమంతటా పండగ వాతావరణం నెలకొందని, గిట్టని జగన్‌మోహన్‌రెడ్డి కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాష్ట్రమంతా తల్లికి వందనం పథకం లబ్ధిదారులు సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. 2029లో కూడా జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు మరోసారి ఓటుతో బుద్ధి చెబుతారన్నారు. ఇకనైనా విషప్రచారాలు చేయడం జగన్‌మోహన్‌రెడ్డి మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలోని మెట్టభూములన్నింటికి సాగునీరు అందించాలి

## -ఏపీ రైతు సంఘం



**పాములపాడు రూరల్, జూన్ 17, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లె, మిడుతూరు, బేతంచెర్ల, పాణ్యం, మహానంది, రుద్రవరం మండలాల్లో వున్న మెట్ట భూములకు ఎస్సాఎంసి, సిద్దాపురం, వెలుగోడు రిజర్వాయర్, అలగనూరు రిజర్వాయర్, గోరుకల్లు రిజర్వాయర్, కుందూనది, తెలుగుగంగ నుండి ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేసి మెట్టభూములకు సాగునీరు అందించాలని ఏపీ రైతు సంఘం జిల్లాకార్యదర్శి ఏ రాజశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు బి రామేశ్వర్‌రావులు డిమాండ్ చేశారు. మంగళవారం పాములపాడు మండలంలోని నెమలి వెంకటరెడ్డి భవన్, బత్తిని సుదర్శనం మీటింగ్‌హాల్‌లో జిల్లా కమిటీ సమావేశం రామేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్‌లో రైతులు విత్తనాలు వేసేందుకు సిద్ధమయ్యారు కానీ కొన్ని మండలాల్లో వర్షాలు లేక నేటికి విత్తనాలు వేయలేదన్నారు. కొన్ని మండలాల్లో విత్తనాలు వేసి వర్షాలు లేక దున్నేశారన్నారు. ప్రభుత్వం సబ్సిడి విత్తనాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగుచేస్తున్నారన్నారు. గత సంవత్సరం గిట్టుబాటు ధరలు లేక సరైన దిగుబడి లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈసంవత్సరం అయినా రైతులకు రాయితీ విత్తనాలు, గిట్టుబాటు ధరలు కల్పించి రైతులకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్‌రావు, జిల్లా కమిటీ సభ్యులు మాబాష, వీరన్న, రాంమోహన్, సంజీవరాయుడు, ప్రసాద్, దాసు, బాలయేసులు పాల్గొన్నారు.

## తప్పులు లేని ఓటర్ల జాబితాను రూపొందించాలి

**-ఆర్డీఓ. విశ్వనాథ్**



**ఆళ్లగడ్డ, జూన్ 17, ప్రభాతవార్త:** అన్నిరాజకీయ పార్టీలు తప్పులు లేని ఓటర్ల జాబితా తయారిలో సహకరించాలని ఆర్డీఓ విశ్వనాథ్ తెలిపారు. మంగళవారం ఆళ్లగడ్డ మండల రెవిన్యూ కార్యాలయాన్ని నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ తనిఖీ చేశారు. అనంతరం నియోజకవర్గంలోని పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీలో తప్పులు లేని ఓటర్ల జాబితా తయారిలో సహకరించాలన్నారు. అలాగే ఈప్రాంతం నుండి వలస వెళ్లిన వారి ఓట్లను బదిలీ చేయడంతో పాటు మరణించిన వారి ఓట్లను ఓటరు జాబితా నుండి తొలగించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్త ఓటరుగా నమోదుచేసి ఓట్ల జాబితా పూర్తిస్థాయిలో తప్పులులేని జాబితా తయారు చేయాలని ఆయన తెలిపారు. ఈసమావేశంలో మండల తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి, రెవిన్యూ అధికారులు, సిబ్బంది, టిడిపి, వైసీపీ, ఇతర పార్టీల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కలుపునివారణలో జాగ్రత్తలు పాటించాలి

**-మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ**



**చాగలమర్రి, జూన్ 17, ప్రభాతవార్త:** మొక్కజొన్న, మినుము పంటలలో తొలి నెలరోజులలో కలుపునివారణ జాగ్రత్తలు, ఎరువులు యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులు తప్పక పాటించాలని మండల వ్యవ సాయాధికారి రంగనేతాజీ సూచించారు. మంగళవారం మండలంలోని శెట్టివీడు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనేతాజీ మాట్లాడుతూ కలుపుమొక్కలు, పంటను ఎదగనీయకుండ నీరు, ఇతర పోషకాలను తీసుకుని వృద్ధి చెందుతాయన్నారు. దీనివల్ల దిగుబడి 35శాతం తగ్గుతుందన్నారు. అధిక దిగుబడి పొందాలన్నా, సకాలంలో కలుపుమొక్కల నిర్వహణ చేపట్టాలన్నారు. కలుపుమొక్కలను ప్రారంభదశలోనే నియంత్రించాలన్నారు. యాంత్రికంగా జంతువులతో గీసిన పనిముట్ల ద్వారా నియంత్రించబడతాయన్నారు.. కలుపుమొక్కల నివారణకు 600లీటర్ల నీటిలో అట్రాజిన్, సీమజైన్ ద్వారా నియంత్రించవచ్చునన్నారు. పంటలకు అవశేష పదార్థాలను తగ్గించుకొనుటకు వ్యవసాయశాఖ సూచించిన మందును పిచికారిచేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకమునకు సంబంధించి ఈకెవైసి పూర్తికాని రైతులు సంబంధిత రైతుసేవా కేంద్రంలో సంప్రదించి పూర్తిచేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## బాపణంతాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది

**: మొక్కజొన్న సాగులో రైతులు మెలకువలు పాటించండి : వ్యవసాయశాఖ అధికారిణిహేమలత**



**ఆత్మకూరు, జూన్17, ప్రభాతవార్త:** ఖరీఫ్ సిజన్‌లో రైతులు సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయశాఖ అధికారిణి హేమలత పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని బావణంతాపురం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంది, మొక్కజొన్న, పంటలలో సశ్యరక్షణ చర్యలపై రైతులు అవగాహన కల్పించుకోవాలన్నారు. కందిపంట విత్తెముందు కిలో విత్తనానికి పది గ్రాముల ట్రైకోడెర్మ విరిడితో కానీ, మంకోజెబ్ 3గ్రాములు చొప్పున విత్తనశుద్ది చేసుకోవడం వలన ఎండుతెగులు నివారించవచ్చునన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోని పంటలను ఎంపిక చేసుకోవాలన్నారు. గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలో పంట నమోదు, ఈకేవైసి తప్పని సరిగ్గా చేసుకొని సేంద్రీయ, పచ్చిరొట్టె ఎరువులను వాడడం వలన భూసారం పెంచవచ్చని సూచించారు. రైతులు తమ పొలంలో స్వయంగా పురుగులు, తెగుళ్లను గుర్తించడానికి (నేషనల్ పెస్ట్ సర్విలెన్స్ సిస్టం యాప్)ను ఉపయోగించుకోవాలని రైతులకు తెలియజేశారు. రైతుల సమ్యలు ఏమైన ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టుపరిశ్రమ టెక్నికల్ అసిస్టెంట్ కలం, వ్యవసాయ విస్తీరణ అధికారులు లతమ్మ, సతీష్, రాజశేఖర్, రైతు కేంద్ర సిబ్బంది ముర్తుజావలి, రాజమ్మ, కౌలు రైతు సంఘం అధ్యక్షులు అస్రప్‌అలి, రైతు సంఘం అధ్యక్షులు బైరాపురం మహెబుబ్‌బాష, రైతులు, తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థి మిత్ర కిట్ల పంపిణి



**కొత్తపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణ విద్యార్థి మిత్ర కిట్స్ పాఠ్యపుస్తకాలు స్కూల్ యూనిఫాంలను గురువారం మండలంలోని ఎదురుపాడులోని ఎంపీయూపి స్కూల్ విద్యార్థులకు టిడిపి మాజీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నతస్థాయికి ఎదిగేందుకు విద్యవల్ల సాధ్యపడుతుందని ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునేందుకు మౌలిక వసతులతో పాటు విద్యను అందించాలని కోరారు. మంత్రి నారా లోకేష్ పేద విద్యార్థులకు నైతికత పెంపొందించేవిధంగా విద్యార్థుల ఉజ్వలభవిష్యత్తును దృష్టిలో వుంచుకొని అన్నిరంగాల్లో ముందుకు వెళ్లెందుకు కార్యచరణకు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం బేతంచెర్ల మండలం రహిమాన్‌పురం ఎంపీయూపి స్కూల్ నుంచి ఎదురుపాడు గ్రామ ఎంపీయూపి స్కూల్‌కు పదోన్నతిపై వచ్చిన ప్రధానోపాధ్యాయులు విక్టర్ జైపాల్‌ను చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రహంతుల్లాలు, సహ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నాగభూషణంతో పాటు కలిసి సన్మానించారు. ఈకార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వారం రోజులుగా జిల్లాలో విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** వారం రోజులుగా నంద్యాల జిల్లాలో పోలీసులు విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పి అధిరాజ్‌సింగ్‌రాణా ఆదేశాలమేరకు నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నంద్యాల, డోన్ సబ్‌డివిజన్లలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా అనుమానితులు, నేరచరితుల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 83మోటారుసైకిళ్ల, 112 క్వార్టరుబాటిళ్లు, మూడు ఆటోలు, 10బీరు బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలపరిరక్షణలో భాగంగా ప్రజలకు భరోసా కల్పించేందుకు ఈ ఆపరేషన్లు తరుచూ నిర్వహిస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. కార్డెన్ అండ్ సెర్చ్ అనంతరం గ్రామాల్లో ప్రజలు ఐకమత్యంగా ఉండాలని సైబర్‌నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. అత్యవసర సమయాల్లో టోల్‌ఫ్రీ నెంబర్లపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలకు 1098, సైబర్‌క్రైమ్ 1930, అత్యవసరానికి 100, 112నెంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని ప్రజలకు తెలియజేశారు.

## విజయవాడలో జరిగే వాల్మీకి, బోయల సమావేశానికి తరలిరావాలి

**- జిల్లా వాల్మీకి బోయ సాధన సమితి జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ పిలుపు**



**ఆలూరు, జూన్17, ప్రభాతవార్త;** విజయవాడలో ఈనెల 22వ తేదీన జరిగే వాల్మీకి, బోయల సమావేశానికి పార్టీలకు అతీతంగా తరలిరావాలని జిల్లా వాల్మీకి బోయ సాధన సమితి జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్ పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వాలు మొండి వైఖరిని విడనాడాలన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలన్న డిమాండ్‌తో తలపెట్టిన ఈ సమావేశానికి పెద్ద ఎత్తున వాల్మీకి, బోయలు తరలిరావాలన్నారు. వాల్మీకి వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు తప్పక హాజరుకావాలన్నారు.

## సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేసేదాకా పోరాటం చేస్తాం-వైకాపా

**- వెల్దుర్తి వైకాపా కార్యాలయంలో ఏడాదిపాలనపై బుక్‌లెట్‌ను ఆవిష్కరించిన జిల్లా,మండల వైకాపా నాయకులు..**



**వెల్దుర్తి,జూన్17,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేసేదాకా ప్రజల తరపున పోరాటం చేస్తామని జిల్లా వైకాపా నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి అన్నారు.స్థానిక వైకాపా కార్యాలయంలో మంగళవారం వారు మండల వైకాపా నాయకులు,కార్యకర్తలతో కలిసి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో అరాచకాలు,మోసాలను వివరిస్తూ ప్రచురించిన బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుగారి ఏడాది పాలనలో అంతా అరాచకాలు,మోసాలే కనిపిస్తున్నాయన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నిద్ర పోనివ్వమన్నారు. తల్లికి వందనం అందరికని చెప్పి తప్పులతడకల జాబితాతో కోతలు విధించార న్నారు. లేని భూమిని ఉన్నట్లు జాబితాలో చూపించి కోతలు విధించారన్నారు.నాటి వైకాపా ప్రభుత్వంలో పార్టీలు,కులమతాలకు అతీతంగా అన్నివర్గాల వారికి ప్రతి నెల సంక్షేమపథకాలు అమలు అయ్యేవన్నారు.జగనన్న పాలనలో అందరికి మేలు జరిగిందన్నారు.నేడు ఈ పాలనలో అక్రమ కేసులు, వేధింపులు,దాడులు,దౌర్జన్యాలు ఎక్కువ అయ్యాయన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైకాపా నాయకులు దేశాయి సమీర్‌కుమార్‌రెడ్డి, వెల్దుర్తి మండల వైకాపా కన్వీనర్ బొమ్మన రవిరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ ముత్యాల శైలజదేవరాజ్,వైకాపా నాయకులు సూదేపల్లి శరభారెడ్డి, కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి, రాధాక్రిష్ణారెడ్డి, క్రిష్ణారెడ్డి, బుక్కాపురం శంకర్‌రెడ్డి, పరమేశ్వరరెడ్డి, శ్రీరాంరెడ్డి,గుంటుపల్లి జనార్థన్‌రెడ్డి,సూదేపల్లి వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాసులు, సుంకి రెడ్డి, కమలాకర్, జి.యస్.ఆరిఫ్, మల్లికార్జున, చక్రపాణిరెడ్డి, ఎంపిటిసిరాజు, విక్రమసింహారెడ్డి, క్రిష్ణాపురంయల్లస్వామి, బిటినాయుడు పాల్గొన్నారు.

## రహదారి చిహ్నాలపై అవగాహన పెంచుకోవాలి



**ప్యాపిలి, జూన్17,ప్రభాతవార్త:** రహదారి చిహ్నాలపై అవగాహన పెంచుకోవాలని డోన్ వాహన తనిఖీ అధికారి క్రాంతి కుమార్ కోరారు. ప్యాపిలి మండలంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్ విద్యార్థుల కోసం రోడ్డు భద్రతా అవగాహనా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారిపై సురక్షిత ప్రవర్తనపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత, చట్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం



**హోళగుంద,జూన్17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని 53 వ డిస్ట్రిబ్యూటరీ వద్ద కూటమి నాయకులు గ్రావెల్ పనులు ప్రారంభించడంతో రైతన్నలు హర్ష వ్యక్తం చేశారు ఈ సందర్భంగా టిడిపి సీనియర్ నాయకులు అబ్దుల్ సుభాన్, సి బియన్ ఆర్మీ మోయిన్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. డిస్ట్రిబ్యూటీ వద్ద మరమ్మతులు చేయడం ద్వారా రైతులకు ఇబ్బందులు లేకుండా ఉంటుందని అన్నారు. డిస్ట్రిబ్యూటరీ వద్ద రోడ్డుకు గ్రావెల్ తరలించి చదును చేయడం ద్వారా రైతులు తమ పంట పొలాలకు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చూడడం మా బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అబ్దుల్ సుబాన్, డిస్ట్రిబ్యూటరీ మెంబర్ ముల్లా అలీ, సి బి ఎన్ ఆర్మీ మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్,రైతులు అబ్దుల్ బారి,ఇజాజ్, వారిస్, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు రూ.70 వేల వితరణ

**బనగానపల్లె, జూన్ 17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని నందవరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు భోజన సమయంలో ఎండలో కూర్చొని భోంచేస్తుండడంతో పాఠశాల హెచ్ఎం భోజన వసతి షెడ్డు నిర్మాణానికి గ్రామానికి చెందిన ఈశ్వర్‌రెడ్డి కుమారుడు గోపాల్‌రెడ్డిని సహాయం అడిగారు. ఆయన నిర్మాణానికి రూ.70 వేలు తన సొంత నిధులు హెచ్చించి షెడ్డు నిర్మాణం చేయించారు.ఈ నేపధ్యంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, చిన్నపిల్లలు ఆనందం వ్యక్తం చేశారు.

## బిసి స్కూలును తనీఖీ చేసిన శ్రీశైలం ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్17,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలం నియెజకవర్గం,శ్రీశైలం మండలం,సుండిపెంట గ్రామంలో మహాత్మజ్యోతిభాపూలే బిసి బాలుర పాఠశాలను మంగళవారంనాడు తేదేపా శ్రీశైలం నియెజకవర్గం శ్రీశైల మండల ఇన్‌చార్జ్ యుగంధర్‌రెడ్డి క్షేత్రస్థాయిలో కలియ తిరిగి పరిశీలించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు గిరిజన పాఠశాలకు,హస్టల్స్‌కు మధ్యాహ్న భోజన పథకంలో విధ్యార్థులకు సన్నబియ్యం సరఫరా చేసేందుకు సిద్ధం చేస్తుండడంతో బిసి పాఠశాలను సందర్శించి వివరాలు అడిగితెలుసుకున్నారు.అదే విధంగా విధ్యార్థులకు అందజేస్తున్న ఆహారంపై కూడా తెలుసుకున్నారు.ముందుగా శ్రీశైలం మండలంలో సీనియర్ తేదేపా నాయకుడు భూదాల ప్రేమ్‌కుమార్ గుండెపోటుతో మరణించడంతో వారి ఇంటివద్దకు చేరుకోని కుటుంబ సభ్యులను పరామర్శించి తేదేపా మీ కుటుంబంకు అండగా ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండలం తేదేపా ప్రధానకార్యదర్శి నాగేళ్ల సురేష్,సీనియర్ నాయకులు ఉమామహేశ్వరరావు,సుబ్బారెడ్డి,గాధం మల్లేష్,రూపాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**బండిఆత్మకూరు, జూన్ 17, ప్రభాతవార్త:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మండల టిడిపి అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మోడల్‌స్కూల్ విద్యార్థులకు టిడిపి మండల అధ్యక్షులు లాయర్ కృష్ణారెడ్డి, స్కూల్ చైర్మన్ రమేష్‌యాదవ్, ప్రిన్సిపాల్ రఫీ, బైరెడ్డి మధుసూధన్‌రెడ్డి, జాకీర్ ఖాన్, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఒక జత యూనిఫాం, బ్యాగులు అందజేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషిచేస్తుందని విద్యార్థులు బాగ చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం యోగాంధ్ర కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎస్ఎంసి మెంబర్లు మునిరాజు, సుబ్బయ్య పాల్గొన్నారు.

## అహోబిలంలో యోగాంధ్ర ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీఓ



**ఆళ్లగడ్డ, జూన్ 17, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలం గ్రామంలో బుధవారం జరిగే యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్ మంగళవారం పరిశీలించారు. ఈనెల 18న బుధవారం నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అహోబిలంలోని యోగా కార్యక్రమానికి హాజరవుతున్న సందర్భంగా అందుకు సంబంధించిన ఏర్పాట్లు టూరిజం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ తహశీల్దార్ జ్యోతిరత్నకుమారి, ఎంఈఓ శోభా వివేకావతి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు



**ప్యాపిలి, జూన్17, ప్రభాతవార్త:** రోడ్డు రవాణా నిబంధనలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎంవిఐ క్రాంతికుమార్ హెచ్చరించారు. ప్యాపిలిలో మంగళవారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోరకపూర్ నుండి బెంగుళూరుకు పరిమితికి మించి ప్రయాణికులతో వెళ్ళుతున్న హర్యాన రాష్ట్రానికి చెందిన బస్సు కు 14 వేల రూపాయల జరిమానా విధించి ప్యాపీలి పోలీసుస్టేషన్ కు తరలించినట్లు తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులతో వెళుతున్న రెండు ఆటోలకు రెండు వేల రూపాయల జరిమాన విధించి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. నిబంధనలు పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు.

## సీజనల్‌వ్యాధులపై అవగాహన



**వెల్దుర్తి,జూన్17 ,ప్రభాతవార్త:** మండలంలోని గోవర్ధనగిరి పిహెచ్‌సి పరిధిలోని ఎస్.పేరేముల గ్రామంలో మంగళవారం నిర్వహించిన సంచార చికిత్స కార్యక్రమాన్ని జిల్లా నోడల్ అధికారి డాక్టర్.రఘు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం ఆయన సీజనలవ్యాధు లపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్. రఘు మాట్లాడుతూ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాంతులు, విరేచనాలు, కామెర్లతో పాటు దోమల వలన డెంగీ, మలేరియా,చికున్‌గున్య తదితర జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఏలాంటి చిన్న ఆరోగ్య సమస్య వచ్చిన ఆరోగ్యకార్యకర్తలకు సమాచారం ఇవ్వాలని దగ్గరలోని వైద్యశాలకు వెళ్లి చూయించుకోవాలన్నారు.వైద్యులచే వైద్యసేవలు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్.శ్రీధర్‌రెడ్డి, సామాజిక ఆరోగ్యఅధికారి మునెమ్మ,ఆరోగ్యకార్యకర్త మహేశ్వరి,ఆశా కార్యకర్తలు నాగమ్మ,సుజాత, ప్రొజెక్షనిస్ట్ ఖలీల్ తదతరులు పాల్గొన్నారు.

## క్రిష్ణాపురంలో గ్రామపంచాయతీ కార్మికుడు అనారోగ్యంతో మృతి

**- అంత్యక్రియలకు రూ.10వేలు ఆర్థికసహాయం అందించిన గ్రామసర్పంచ్ తనయుడు యల్లస్వామి..**



**వెల్దుర్తి,జూన్17 ,ప్రభాతవార్త:** మండలంలోని క్రిష్ణాపురం గ్రామపంచాయతీ కార్మికుడు రెడ్డిపోగు కర్రెన్న(70)అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు.గ్రామసర్పంచ్ లక్ష్మీదేవి తనయుడు యల్లస్వామి తెలిపిన వివరాల మేరకు కొత్తపేట కాలనీలోని వీధులలో,మురికి కాల్వల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లుతూ ఒక్కసారిగా కుప్పకూలాడు.అయితే అతన్ని వైద్యసేవలకు తరలించేలోపే మృతిచెందాడని కుటుంబసభ్యులు తెలిపారు.ఆ కార్మికుడు ఇంటి వద్దకు సర్పంచ్ తనయుడు యల్లస్వామి,గ్రామకార్యదర్శితో కలసి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి తన వంతుగా అంత్యక్రియలకు రూ.10వేలు ఆర్థికసహాయంగా అందించారు.మృతునికి భార్య దస్తగిరమ్మ,నలుగురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.

## నాడు వెట్టిచాకిరి..నేడు శ్రమదోపిడీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** మహిళలు రాత్రి వేళల్లో పనిచేసుకోవాలని నిర్దేశించింది. అయితే కేరళ రాష్ట్రప్రభుత్వం కేంద్రచట్టాలను అమలు చేయమని, కార్మిక హక్కుల చట్టాలను కాపాడుతామని తెగేసి చెప్పింది. స్టాడింగ్ కమిటీ, కార్మిక సంఘాలు వ్యతిరేకించినప్పటికి కేంద్రం మొండిగా వ్యవహరిస్తున్నదని వామపక్ష కార్మికసంఘాలు పెద్దఎత్తున ఉద్యమాలకు సన్నద్ధం అవుతున్నాయి. దేశ చట్టసభలైన పార్లమెంటు, శాసనసభల్లో ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నాయని ఆరోపిస్తున్నాయి. పార్లమెంటు, రాజ్యసభ, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలుగా ఎన్నికవుతున్నవారు కార్పొరేట్ దిగ్గజాలు పెట్టుబడిదారులు, మోసగాళ్లు, దోపిడీదారులే కదా అని ప్రశ్నిస్తున్నారు. సామాన్యుడు చట్టసభల్లోకి వెళ్లే పరిస్థితులు లేవంటున్నారు. వారికి అనుకూలమైన చట్టాలనే ఆమోదిస్తారని వామపక్ష కార్మికసంఘాలు ఆరోపిస్తున్నాయి. కార్మిక చట్టాల పరిరక్షణకు హక్కులు కాపాడు కోవడానికి మరో పోరాటం అవసరమని పిలుపునిస్తున్నాయి. దేశ జనాభాలో 40కోట్ల కార్మికుల ప్రయోజనాల కోసం జూలై 9న జరుగనున్న సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలని, అందుకు అందరు సహకరించాలని వామపక్షాలు కోరుతున్నాయి.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి-ఎంఇఓ-I ఇందిర



**వెల్దుర్తి,జూన్17 ,ప్రభాతవార్త:** బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఎంఇఓ-1 ఇందిర తల్లితండ్రులకు సూచించారు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం ఎంపిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్నభోజనాన్ని రుచి చూశారు. పాఠశాలలో విద్యార్థినీతో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం బాగుందా అని అడిగి తెలుసుకున్నారు.

## మాదిగల హక్కుల కోసం అన్ని విదాలుగా పోరాటాలు చేద్దాం

**: నంద్యాల జిల్లా ఎమార్పీఎస్ ఇంచార్జ్ జాతీయ అధ్యక్షులు మునంగి నాగరాజు**



**ఆత్మకూరు, జూన్17, ప్రభాతవార్త:** మాదిగ జాతి హక్కుల కోసం అన్ని విదాలుగా పోరాటాలు చేసుకునేందుకు యువతి, యువకులు ఉత్సహంగా ముందుకు వస్తే ఎమార్పీఎస్ నూతన కమిటిలలో ప్రత్యేక అవకాశం ఉంటుందని నంద్యాల జిల్లా ఎమార్పీఎస్ ఇంచార్జ్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు, ఎమార్పీఎస్ జాతీయ అధ్యక్షులు చిలుక రాబిన్‌సన్ రాజు, జిల్లా అధికార ప్రతినిధి భాషపోగుల దరగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మదనపల్లె బుజ్జి, ఎమార్పీఎస్ మండల అధ్యక్షులు వనమాల పుల్లయ్య, ఎంఎస్‌పి అధ్యక్షులు మండల ఇంచార్జ్ జిల్లా ఉపాధ్యాక్షులు వాదం నాగేషులు, జిల్లా ప్రచార కార్యదర్శి కాటెపోగు నాగయ్యలు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నల్లకాల్వ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వర్గీకరన ఫలాలను మాదిగ జాతి బిడ్డలకు సక్రమంగా అందించే విషయంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు సమిష్టిగా ఉండి కృషి చేయాలన్నారు. గ్రామాలలో యువతి, యువకులను ఉత్సహంగా కమిటిలలో అవకాశం కల్పించాలన్నారు. ప్రతి గ్రామంలో మనజాతి ఆత్మగౌరవం కాపాడుకునే విదంగా వచ్చెనెల 7వతేదిన జాతిజెండాను గౌరవిస్తూ దేశ వ్యాప్తంగా చాటుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమార్పీఎస్ శ్రీశైలం నియోజకవర్గం ప్రధానకార్యదర్శి చిన్న వెంకటరమణ, చిలుక నాని, పల్లె రవి, ముంతన్న, మోహన్, నాగప్రసాద్, శింగోటం, రంగస్వామి, చిన్నపుల్లయ్య, ఎమార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలి

**-టిడిపి రాష్ట్రకార్యదర్శి, ప్రొద్దుటూరు అసెంబ్లీపరిశీలకులు ఎవిఆర్.ప్రసాద్**



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నతశిఖరాలకు చేరుకుని మంచి భవిష్యత్తును సాధించాలని ఎస్‌పిజి హైస్కూల్ పూర్వ విద్యార్థి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకులు ఎవిఆర్.ప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్‌పిజి హైస్కూల్‌లో నిర్వహించిన సర్వేపల్లి రాధాక్రిష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ కార్యక్రమానికి పాఠశాల ప్రదానోపాధ్యాయురాలు జీవలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పాఠశాల చైర్మన్ ఎం.జో ్యతి, పాఠశాల పూర్వ విద్యార్థి ఎవిఆర్.ప్రసాద్, మాజీ కౌన్సిలర్ మన్నెకృపాకర్ రావులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఎవిఆర్ ప్రసాద్ మాట్లాడుతూ తాను చదువుకునే సమయంలో ఇందిర అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి ర్యాంకుతో అప్పట్లో నంద్యాలకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిన అంశాన్ని గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం కార్యక్రమం తల్లులకు పిల్లల చదువు భారం కాకుండ పేదల విద్యాభివృద్ధికి అండగా నిలిచిందన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, విద్యామంత్రి నారాలోకేష్‌లకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న కిట్లను సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న ఎస్‌పిజిహైస్కూల్‌కు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించాలని ఎవిఆర్.ప్రసాద్ ఆకాంక్షించారు. మాజీ కౌన్సిలర్ కృపారరావు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్తూరు, చెంచుగూడెం గ్రామాల్లో పొలంపిలుస్తుంది





**రుద్రవరం, జూన్ 17, ప్రభాతవార్త:** ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో రుద్రవరం మండలంలోని కొత్తూరు, చెంచుగూడెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయాధికారిణి సుమతి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు గ్రామాల్లో రైతులు మొక్కజొన్న సాగుచేస్తున్నారని తెలియజేశారన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే ప్రతి రైతు తప్పనిసరిగా రసీదు పొందాలన్నారు. పంటమార్పిడి పాటించడం వల్ల కొన్నిరకాల తెగుళ్లు నివారించవచ్చునన్నారు. వరిసాగు చేసు ్తన్న రైతులు తప్పనిసరిగా నవధాన్యాలు, జీలుగులలో ఏదో ఒకటి వేసి పూతదదశ రాకముందే పొలంలో కలియ దున్నడం వల ్ల భూసారం పెరిగి అధికదిగుబడి సాధించడానికి దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయవిస్తరణాధికారి రాజు, రైతుసేవా కేంద్రాల సిబ్బంది, గ్రామరైతులు పాల్గొన్నారు.

## టీబీ రహిత సమాజాన్ని నిర్మిద్దాం....

**- డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ శారదాభాయి**



**గడివేముల, జూన్17, ప్రభాతవార్త;** టీబీ రహిత సమాజాన్ని నిర్మిద్దామని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ శారదాభాయి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తిరుపాడు, గడివేముల పీహెచ్‌సీని సందర్శించారు. లెప్రసీ గురించి వివరాలను ఆరా తీశారు. ప్రజలందరూ టీబీ పట్ల శ్రద్ధ వహించాలని, టీబీ రహిత భారత్ ఏర్పాటుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. తిరుపాడులోని సంచార చికిత్సా కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రజలతో మాట్లాడారు. ప్రజలు సంచార చికిత్స కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో టీబీ రోగుల గురించి, గ్రామంలో ఎంతమందికి స్క్రీనింగ్ నిర్వహించారు. క్యాంపులో ఎంతమందికి గల్ల పరీక్షల కోసం శాంపిల్స్ తీశారన్న విషయాలపై ఆరా తీశారు. టీబీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. టీబీ సోకిన వారి తగు జాగ్రత్తలు పాటించి, వైద్యుల సూచనల మేరకు మందులు వాడితే టీబీ నయమవుతుందన్నారు. ఈ కార్యక్మంలో వైద్యాధికారులు, తేజస్విని, రంజిత్‌కుమారి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## సచివాలయ అధికారులు సమయవేళలకు రావడం లేదు

**- తల్లికి వందనం పథకం డబ్బులు జమ కాలేదని సచివాలయానికి వచ్చిన వగరూరు గ్రామ లబ్ధిదారులు - అందుబాటులో లేని విద్యా సంక్షేమాధికారి**



**మంత్రాలయం, జూన్17, ప్రభాతవార్త;** తాము సచివాలయానికి వచ్చి గంటల తరబడి నిరీక్షించినా సచివాలయానికి అధికారులు సమయవేళలకు రావడం లేదని మండలంలోని వగరూరు గ్రామస్తులు దేవన్న, రాగప్ప, డానియేలు, మహబూబబ్‌ఆష, దస్తగిరి, నరసమ్మ, బాలరాజు, శేఖర్, సరోజమ్మ, భీరప్ప, శివన్న, రంగన్న తదితరులు ఆరోపించారు.. ఈ మేరకు మంగళవారం మండలంలోని వగరూరు గ్రామానికి చెందిన గ్రామప్రజలు తల్లికి వందనం పథకం డబ్బులు జమ కాలేదని సచివాలయ అధికారులను కలిసేందుకు వచ్చారు. ఉదయం 11;20 గంటలకు సచివాలయ అధికారిణిఅ మహాలక్ష్మి మాత్రమే వచ్చారని, ఆమెను అడిగితే విద్యా సంక్షేమాధికారి లక్ష్మణ్ సార్ రాలేదని, ఆయనను అడగాలని చెప్పారన్నారు. పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేసినా స్పందించడం లేదన్నారు. మధ్యాహ్నం 12 గంటలైనా విద్యా సంక్షేమ అధికారి లక్ష్మణ్ రాలేదని, తమ సమస్యను ఎవరికి చెప్పుకోవాలని వారు వాపోయారు. తల్లికి వందనం పథకానికి అర్హులైనా కొంతమందికి ఇంతవరకు డబ్బులు జమ కాలేదన్నారు. గ్రీవెన్స్‌లో ఈ విషయంపై ఫిర్యాదు చేస్తామని గ్రామస్తులు చెప్పారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేసిన టిడిపి నాయకులు కళ్యాణ్‌రెడ్డి



**కొలిమిగుండ్ల, జూన్ 17, ప్రభాతవార్తః** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బందార్లపల్లె గ్రామంలో టిడిపి నాయకులు యాతం కళ్యాణ్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యనే అన్నింటికి మూలమని విద్యార్థులు చదువులో బాగా రాణించాలని విద్యను అభ్యసిస్తున్న 1 నుండి 5వ తరగతిలోని 76 మంది విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణి చేశామని తెలిపారు. విద్యను ఎంతో ప్రాధాన్యత ఇస్తున్న మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టిసారించి అందుకు తగ్గ చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలతో పాటు షూ, బెల్టు, యూనిఫాం, మధ్యాహ్నభోజన పథకం ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన జరుగుతుందని ప్రతి విద్యార్థి బాగా చదవి పాఠశాలకు గ్రామానికి ఉపాధ్యాయులకు మంచిపేరు ప్రతిష్టలు తేవాలని ఈసందర ్భంగా విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శివప్రసాద్, హైమావతి, సంజీవరాయుడు, వీరాంజి, చాకలి శివ, మద్దయ్య, హార్షవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు రవీంద్రగుప్త అధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు.

## 23న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయండి



**నందికొట్కూరు,జూన్ 17,ప్రభాతవార్త:** రైతు కూలీల సమస్యల పరిష్కారం కొరకై అఖిల భారత రైతు కూలీ సంఘం(ఎఐకేఎంఎస్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈ నెల 16నుండి 23వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రదర్శనలు,ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు పిలుపు నిచ్చారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో ధర్నా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యాక్షులు వై.నరసింహులు మాట్లాడుతు ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రైతుల కష్టాలు తీరడంలేదని రైతులు పండించిన ఏ పంటకు గిట్టుబాటు ధర లేక అప్పులు పెరిగిపోయి వారు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శిఎం.గోపాల్, జిల్లా కోశాధికారి ఎన్.రమణ్య, ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు పి.మజీద్‌మియ ్య తదితరులు పాల్గొన్నారు.

## పరుగు పందెంలో యువకుడి ప్రతిభ

**- యువకుడిని అభినందించిన గ్రామస్తులు**



**మంత్రాలయం, జూన్17, ప్రభాతవార్త;** మండలంలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన ఓ యువకుడు పరుగుపందెం పోటీలో ప్రతిభ చాటాడు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామంలో నాలుగు కి.మీ. పరుగు పందెం నిర్వహించారు. ఈ పరుగుపందెంలో గ్రామానికి చెందిన కోసిగి నాగేష్ అనే యువకుడు తన ప్రతిభతో అందరికంటే ముందుగా వచ్చి ఈ పరుగు పందెంలో విజయం సాధించాడు. విజయం సాధించిన యువకుడిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేశారు. గ్రామంలో ఊరేగించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ పోటీలో గెలుపు, ఓటములను యువకులు సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోలి వీరేష్, పోలి శివ, నరసింహులు, తిమ్మప్ప, వెంకటరాముడు, హుసేని తదితరులు పాల్గొన్నారు.

## కూటమి పాలన ప్రజలకు వెన్నుపోటు...

**- వెన్నుపోటు పోస్టర్‌ను విడుదల చేసిన వైసీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌గుప్తా**



**గడివేముల, జూన్17, ప్రభాతవార్త;** కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు వెన్నుపోటుగా మారిందని వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మధుసూదన్‌గుప్తా పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం వెన్నుపోటు పోస్టర్‌ను మండల కన్వీనర్ మధుసూదన్‌గుప్తా ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెన్నుపోటు పుస్తకంలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని, ప్రజల ఆర్థిక భద్రత కోల్పోవడం వరకు పలు కీలక అంశాలను స్పష్టంగా పొందుపరిచామన్నారు. ఇది ప్రజలకు నిజాన్ని తెలియజేసే ప్రయత్నం మాత్రమే కాదు... కూటమి పాలన అసలు రూపాన్ని ప్రజల ముందు ఉంచే బలమైన ఆధారం అని చెప్పారు. కూటమి ప్రభుత్వ అరాచక పాలనపై ప్రజలు తిరగబడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జెడ్పీటీసీ సభ్యులు చంద్రశేఖరరెడ్డి, ఎంపీపీ నాగమద్దమ్మ, జనరల్ సెక్రటరీ గోదాప్రసాద్, బిలకలగూడూరు శేఖర్‌రెడ్డి, రైతు విభాగం జిల్లాధ్యక్షులు మహేష్‌రెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విరుపాక్షి వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించడం అవివేకం

**- టీడీపీ నాయకులు**



**దేవనకొండ, జూన్17, ప్రభాతవార్త;** ఆలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే విరుపాక్షి కూటమి ప్రభుత్వ పరిపాలనపై వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించడం అవివేకమని టీడీపీ నాయకులు బడిగింజల రంగన్న, ఆకుల వీరేష్, మలకన్న, మాల బండ్లయ్య, కప్పట్రాళ్ల మల్లికార్జున, సుభాన్, వెంకటస్వామిగౌడ్, భాస్కర్ అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు అమలు చేసిన తల్లికి వందనం పథకంతో రాష్ట్రమంతా విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 10 వేల కోట్ల దాకా నిధులను విడుదల చేశారన్నారు. అలాగే మెగా డీయస్సీ ద్వారా 16,347 పోస్టుల భర్తీకై ఆన్‌లైన్ పరీక్షలను నిర్వహిస్తోందన్నారు. ప్రతినెలా సక్రమంగా పింఛన్లు లబ్ధిదారులకు అందుతున్నాయన్నారు. సంక్షేమ పాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వంపై ఆలూరు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే విరుపాక్షి వాస్తవాలు తెలుసుకోకుండా, ప్రజలను మభ్య పెట్టేవిధంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. వచ్చే 2029 ఎన్నికల్లో కూడా వైఎస్సార్సీపీ పార్టీకి ప్రజలు ఓటుతో సమాధానం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు మెంబర్లు సుభాన్, కుక్కల కాసీం, రాముడు, రామంజి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఆర్థికసాయం



**నంద్యాల, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల 28వ వార్డు నర్సు క్వార్టర్స్‌కు చెందిన బాలు అనే గత కొద్దిరోజులుగా రెండు కిడ్నీలలో రాళ్లు ఉండగా ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. విషయం తెలుసుకున్న జనసేన నాయకులు నంద్యాల టిడిపి జనసేన సమన్వయ కర్త పిడతలసుధాకర్ దృష్టికి తీసుకువెళ్లి జనసేననాయకుడు సింహాసనం నగేష్ చికిత్సకు అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేయించారు. రూ.78వేలు మంత్రి ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి.ఫరోజ్ సహకారంతో బాధితుడి ఇంటికి వెళ్లి సిఎం సహాయనిధి చెక్కును అందజేశారు. బాధిత కుటుంబీకులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు , రాష్ట్ర న్యాయశాఖ మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జీవో నెం.1 అమలు అయ్యేలా చూడాలి



**నందికొట్కూరు,జూన్ 17,ప్రభాతవార్త:** జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పోరేట్ పాఠశాలలో జీవో నెం. 1ని తుంగలో తొక్కి కనీస మౌళిక సదుపాయాలు కూడా లేని పాఠశాలల యాజమాన్యంపై వెంటనే చర్యలు చేపట్టాలని ఏబివిపి నాయకులు డిమాండ్ చేశారు. మంగళవరం జిల్లా విద్యాశాఖ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంధర్భంగా నంద్యాల జిల్లా ఎబివిపి కన్వీనర్ యుగంధర్ మాట్లాడుతు ఆర్‌టిఇ 2009ప్రకారం ప్రైవేట్ మరియు కార్పోరేట్ పాఠశాలలో ఉచిత సీట్ల కేటాయింపు అయిన విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తేనే అడ్మిషన్లు చేసుకుంటామని నిభందనలకు విరుద్ధంగా చేస్తున్న పాఠశాలల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, అలాగే అధికంగా ఫీజుల వసూళ్ళను ఆపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు బాగ్ కన్వీనర్ రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

## 19న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**నందికొట్కూరు,జూన్ 17, ప్రభాతవార్త:** ఈ నెల 19న నందికొట్కూరు పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశం చైర్మన్ దాసి సుధకర్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడుతుందని కమీషనర్ ఎస్.బేబి తెలిపారు. ప్రజా ప్రతినిధులు హాజరు అవుతున్న సంధర్భంగా అన్నిశాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కమీషనర్ తెలిపారు.

## స్కూటర్‌ను ఢీకొన్న లారీ....

**- యువతికి గాయాలు**



**మంత్రాలయం, జూన్17, ప్రభాతవార్త;** మండలంలోని మాధవరం గ్రామంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువతికి తీవ్ర గాయాలపాలయ్యింది. వివరాలు ఇలా ఉన్నాయి. సూగూరు గ్రామానికి చెందిన బోయ సుజాత, రామంజిని దంపతులు ఏరువాక పౌర్ణమి పండగ నిమిత్తం మాధవరం గ్రామానికి వచ్చారు. అనంతరం స్కూటర్‌పై తిరుగు ప్రయాణంలో సూగూరు గ్రామానికి వెళ్తుండగా స్టీల్ ఫ్యాక్టరీ నుంచి మాధవరం వైపు ఓ లారీ వేగంగా వస్తూ స్కూటర్‌ను బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో యువతి సుజాత తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. యువతిని మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపారు.

## రైతులు పంటమార్పిడి పద్ధతిని అవలంబించాలి



**కొత్తపల్లె, జూన్ 17, ప్రభాతవార్తః** రైతులందరు పంట మార్పిడి పద్ధతిని అవలంచాలని కొత్తపల్లె మండల వ్యవసాయ అధికారి అమీరున్నిసా బేగం రైతులకు సూచించారు. ఆమె మంగళవారం మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం మండల పరిధిలోని గువ్వలకుంట్ల, మండల కేంద్రం కొత ్తపల్లిలో పొలం పిలుసో ్తంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గుచూపాలని ప్రకృతి వ్యవసాయం ద్వారానే మానవాళి ఆరోగ్యం మరియు వాతావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. రైతులు విత్తనాలు నాటే సమయంలో విత్తనశుద్ధి తప్పనిసరి అన్నారు. ఎవరైనా పొలం కౌలుకు తీసుకున్న రైతులు కౌలు కార్డులు తీసుకోవాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకంలో రైతులకు ఈకేవైసీ అవసరం లేదన్నారు. పెండింగ్ లిస్టులో ఉన్న రైతులు మాత్రమే బయోమెట్రిక్ వేయాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో బీజావృత్తంలో విత్తనశుద్దిచేసి చూపించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి నాగశ్రీ, రైతు సేవా కేంద్ర సిబ్బంది జహిద్ బాష, అబ్దుల్ వాజిద్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఎరువులు, విత్తనాలు అనుమతుల గల షాపుల్లోనే కొనాలి



**పాములపాడు రూరల్, జూన్ 17, ప్రభాతవార్తః** రైతులు తప్పనిసరిగా ఫిబ్రవరి 2025 సంవత ్సరం లైసెన్ కలిగిన డీలర్ షాపుల్లోనే విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులు కొని బిల్లులు భద్రపరచుకోవాలని మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. పాములపాడు గ్రామంలో పొలం పిలుసో ్తంది కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన కల్పించారు. రైతులు పూర్తిగా అదును అయ్యాకనే విత్తనాలు వేసుకోవాలన్నారు. విత్తనశుద్ధి తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే రాయితీ విత్తనాలు జీలగలపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో ఏఈఓలు మద్దిలేటి, దుర్గా చరణ్, సహాయకులు గాయంత్రి, చాంద్‌బాషా, రైతులు పాల్గొన్నారు.

## నేడు రుద్రవరం మండల సమావేశం



**రుద్రవరం, జూన్ 17, ప్రభాతవార్త:** మండలకేం ద్రమైన రుద్రవరంలోని మండలపరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపిపి మబ్బుబాలస్వామి అధ్యక్షతన మండలసర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ భాగ్యలక్ష్మి మంగళవారం తెలిపారు. మండలంలోని ఎంపిటిసిఓ, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు, జిల్లా ప్రాదేశిక నియోజకవర ్గ సభ్యులు, పంచాయతీసర్పంచులు, మండలంలోని అన్ని శాఖల అధికారులు, సమావేశానికి ఆమె కోరారు. సమావేశంలో వివిధశాఖల ద్వారా అమలవుతున్న అభివృద్ది కార్యక్రమాలపై సమీక్ష ఉంటుందని ఎంపిడిఓ తెలిపారు.

## పండ్లతోట పెంపకానికి 100 శాతం రాయితీ



**పాములపాడు రూరల్, జూన్ 17, ప్రభాతవార్తః** సరైన వర్షాలు లేని గ్రామాల్లో భూగర్భజలాలు ఇంకిపోయి వర్షాధారంపైనే అధారపడి సరైన పంటలు రాక రైతులు వరుసగా తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నా చిన్న సన్నాకారు రైతులకు ప్రభుత్వ సువర్ణ అవకాశంగా పండ్ల తోట పెంపకానికి వందశాతం రాయితీ ఇస్తున్నట్లు ఎంపీడిఓ చం ద్రశేఖర్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఐదు ఎకరాల్లోపు ఉన్న చిన్న, సన్నకారు రైతులు వివిధ రకాల పండ్ల తోటలు పెంచుకునేందుకు అసక్తి ఉన్న రైతులు గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు లేదా మండలంలోని ఏపీఓ, ఎంపీడిఓలకు జాబ్‌కార్డు, పాస్ బుక్కు, అధార్‌కార్డు, బ్యాంకు బుక్కుల జిరాక్స్‌లతో ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈఅవకాశాన్ని అర్హత గల రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ప్రాంతీయ కార్యాలయం : కర్నూలు
రికవరీ సెక్షన్, టి జె షాపింగ్ మాల్, ఎస్ వి కాంప్లెక్స్ ఎదురుగా, కర్నూలు. ఫోన్ : 08518-289282/279/278/292

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సెక్షన్ 13(8) క్రింద
REDEMPTION NOTICE

టు:
1) శ్రీ తంబాళి శేఖర్ శర్మ, తండ్రి : టి. అయ్యస్వామి, హెచ్ నెం.2-15, పోలకల్ (గ్రామం & పోస్టు), సి బెలగల్ మండలం, కర్నూలు జిల్లా-518462 (ఋణగ్రహీత).
2) శ్రీ టి. లక్ష్మయ్య, తండ్రి : టి. రామన్న, హెచ్ నెం.2-146-2, మెయిన్ రోడ్, సి బెలగల్ మండలం, కర్నూలు జిల్లా-518462 (హామీదారు).

డియర్ సర్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, బెలగల్ బ్రాంచ్, కర్నూలు, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13 (8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

లోను అకౌంట్ ఋణగ్రహీత : శ్రీ తంబాళి శేఖర్ శర్మ, తండ్రి : టి. అయ్యస్వామి, హామీదారు : శ్రీ టి. లక్ష్మయ్య, తండ్రి : టి. రామన్న వారిని బకాయి రూ.10,11,032/- (అక్షరాల పది లక్షల పదకొండు వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే) మరియు వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్, బెలగల్ బ్రాంచ్ అధీకృత అధికారి చట్టం నందలి సెక్షన్ 13(2) క్రింద 24.02.2020 వ తేదిన డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమైనందున కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి తేది.08.10.2020 న మీ సెక్యూర్డ్ ఆస్తులను చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక / భౌతిక స్వాధీనం తీసుకున్నారు మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును ఈనాడు (తెలుగు) & ది హిందూ ఇండియా (ఇంగ్లీష్) వార్తాపత్రికలలో తేది.13.10.2020 న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు తేది.12.06.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.17,68,574/- (అక్షరాల పదిహేడు లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల డెబ్బై నాలుగు రూపాయలు మాత్రమే) + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను సర్ఫేసీ చట్టం, 2002 నందలి రూల్ 8(6) క్రింద ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది. ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు చట్టప్రకారం దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది. (ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు అసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసీ చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం తనఖా ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు.

చట్టం నందు / అమలులోనున్న ఏదైనా ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

# మానసిక శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపకరిస్తుంది



**కర్నూలు విద్య, జూన్ 17, ప్రభాతవార్త:** మానసిక శారీరక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపకరిస్తుందని వర్శిటి రెక్టార్ ఆచార్య ఎన్‌టికె నాయక్ కొనియాడారు. యోగాంధ్ర-2025 మాసోత్స వాల స్ఫూర్తితో రాయలసీమ యూనివర్శిటిలో యోగా సంబంధిత కార్యక్రమాలు నిరంతరం కొనసాగేలా చుస్తామని వైస్ ఛాన్సులర్ ఆచార్య వి వెంకటబసవరావు తెలిపారు. యూనివర్శిటి ఇండోర్ స్టేడియంలో మంగళవారం షార్పేన్ ద మైండ్ స్ట్రేతేనే ద సూల్ యోగా ఫర్ అకాడమిక్ ఎక్స లెన్స్ మనసును పదును పెట్టుకోవడం ఆత్మను బలోపేతం చేసుకోవడం విద్యా నైపుణ్యాల కోసం యోగా అనే అంశంపై నిర్వహించనున్న నాలుగురోజుల వర్క్‌షాపును ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. రాయలసీమ యూనివర్శిటి మరియు నంద్యాలకు చెందిన రాపర్తి రామ అకాడమిక్ అఫ్ యోగిక్ సైన్సెస్ వారి సంయుక్త భాగస్వామ్యంతో ఈ వర్క్‌షాపును నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక చోరవతో మే 21 నుండి జూన్ 21 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న యోగాంధ్ర-2025 కార్యక్రమంలో ఎంతో ప్రత్యేకమైనవని ఆయన కొనియాడారు. ఇందులో భాగంగా వర్శిటిలో అవగాహన కార్యక్రమాలను ర్యాలీలను నిర్వహించడం జరిగిందన్నారు. త్వరలోనే వర్శిటిలో యోగాలో డిప్లొమో కోర్సులు ప్రారంభిస్తామన్నారు. వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దడంలో యోగా ఎంతో ప్రాధాన్యత వహిస్తుందని వర్శిటి రెక్టార్ డా. బి విజయ్‌కుమార్ వివరించారు. ఈకార్యక్రమంలో సిడిసి మరియు ఎగ్జామినేషన్ డీన్ ఆచార్య పివి సుందరానంద్, రీసెర్చ్ స్టడిస్ డైరెక్టర్ ఆచార్య విశ్వనాద్‌రెడ్డి, డీన్ అఫ్ అకాడమిక్ అఫైర్స్ ఆచార్య ఆర్ భరత్‌కుమార్, డా.ఎస్ వెంకటేశ్వర్లు, డా.కవిత, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డా.పి నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్ పి శివకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజులు ఏమో లక్షల్లో .. వసతులు అరకొర..!

**- విద్యతో వ్యాపారం చేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలి**

**- నిబంధనలు పాటించని నారాయణ విద్యాసంస్థలను పట్టించుకోని విద్యాశాఖ అధికారులు**



**కర్నూలు, జూన్ 17, ప్రభాతవార్త ప్రతినిధి**

కర్నూలు నగరంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న నారాయణ విద్యాసంస్థలను సీజ్ చేయాలని, పుస్తకాల పేర్లతో వేలరూపాయల వ్యాపారం చేస్తున్న నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి డి.సోమన్న, యస్.షాబీర్‌బాషలు మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలు ప్రభుత్వం విధించినటువంటి నియమ నిబంధనలు పాటించకుండ ఇష్టారాజ్యంగా విద్యను వ్యాపారం చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తూ ఐపిఎల్, ఎంపిఎల్ అంటూ మాయమాటల తప్పుడు ప్రచారాలు నిర్వహిస్తూ అడ్మిషన్లు చేసుకుంటున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్మ కూడదని ప్రభుత్వం చెబుతున్నా ఏమాత్రం పట్టించుకోకుండ జిల్లా వ్యాప్తంగా పుస్తకాలను ఒక్కో విద్యార్థికి రూ.10వేల నుంచి 22వేల వరకు అమ్ముతున్నారన్నారు. ఫీజులు లక్షల రూపాయలు తీసుకుంటూ వసతులు నామమాత్రంగా కల్పిస్తున్నారన్నారు. కనీసం ఆడపిల్లలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు విమర్శించారు. కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటామని డిఇఓ పలుమార్లు చెప్పారని, ఏ మాత్రం ప్రయోజనం లేదన్నారు. ముడుపులు తీసుకుంటూ చర్యలు లేకుండ సరిపెడుతున్నారని వారు ఆరోపిస్తున్నారు. ఆటస్థలం ఉండదు, ఫైర్‌సేఫ్టీ కనిపించదని, బాత్రూం శుభ్రంగా లేకపోయినా విద్యాశాఖ అధికారులు అనుమతులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులకు క్రీడలు లేకుండ యంత్రంలాగ తయారుచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాదోపిడీని అరికట్టకపోతే త్వరలో డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని, అనుమతులు లేకుండ నిర్వహిస్తున్న కార్పొరేట్ కళాశాలల మీద దాడులకు సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శి అభిరామ్, అశోక్, నగర నాయకులు సాయి, లోకేష్, అఖిల్, సమీర్, నాని, శివ, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలను అభినందించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లె రూరల్ (జూన్ 17) ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించిన బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎస్ .షాహినా పర్వీన్ 492/500, జి. వైష్ణవి 461/470, ఎన్. దివ్య 426/440, ఎస్. ఆఫ్రిన్ 463/500 లను తమ నివాసంలో నగదు బహుమతితో సత్కరించి, అభినందనలు తెలిపిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్ బాక్సింగ్ చైర్ పర్సన్ బీసీ ఇందిర రెడ్డి. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ రాజిక సత్య ప్రపూర్ణను మరియు కళాశాల అధ్యాపకులపై ప్రశంసలు కురిపిచారు. . ప్రభుత్వ కాలేజీలలో చదువుతూ.. అత్యుత్తమ ప్రతిభ కనపర్చడం నిజంగా అభినందనీయమని, కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలలో నాణ్యమైన విద్యాబోధన, మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, మున్ముందు విద్యార్థులు మరింతగా రాణించేలా స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణతో పాటు, పోటీ పరీక్షలలో విజయం సాధించేలా కోచింగ్ సదుపాయం కూడా కల్పిస్తామని బీసీ ఇందిర రెడ్డి తెలిపారు.

# నాటు సారస్థావారాలపై దాడులు



**కర్నూల్ హాస్పిటల్ జూన్ 17 ప్రభాతవార్త**

ఈరోజు నవోదయం కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు మండలం గుడుంబాయి తాండ మరియు గుమితం తండాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగినది. ఈ దాడులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కర్నూలు వారి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగినది ఈ దాడులలో సుమారు 800 లీటర్ల నాటు సారాకు ఉపయోగపడు బెల్లం ఊటను ను ధ్వంసం చేయడం జరిగినది. ఈ దాడులలో ప్రొ హిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఎస్సైలు నవీన్ బాబు, మధుసూదన్ మరియు సిబ్బంది ఈరన్న,చంద్రపాల్, రామచంద్ర, సూర్యనారాయణ, వెంకటరాముడు, మధుసూదన్ రెడ్డి మరియు రాజశేఖర్ పాల్గొన్నారు

# యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది

**- ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ పిలుపు**



**ఆలూరు, జూన్17, ప్రభాతవార్త;** యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతిఒక్కరూ యోగా చేయడం అలవాటు చేసుకోవాలని ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వీరభద్రగౌడ్ అన్నారు. మంగళవారం ఉదయం ఆయన తన స్వగృహంలో యోగాసనాలు చేశారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాంధ్ర కార్యక్రమం ద్వారా యోగాపై ప్రజలకు అవగాహన కల్పిస్తోందన్నారు. ప్రతిఒక్కరూ తమ దినచర్యలో భాగంగా యోగాసనాలు చేయాలన్నారు. యోగా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తుందన్నారు. ఒత్తిడిని తగ్గిస్తుందన్నారు. యోగా వల్ల కలిగే ప్రయోజనలను ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు.

# మంత్రాలయం తహసీల్దార్‌గా రమాదేవి

**- రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**



**మంత్రాలయం, జూన్17, ప్రభాతవార్త;** మంత్రాలయం మండల తహసీల్దార్‌గా రమాదేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల్లో భాగంగా మంత్రాలయం తహసీల్దార్‌గా పనిచేస్తున్న రవిని తుగ్గలి మండలానికి బదిలీ చేశారు. రమాదేవిని మంత్రాలయం తహసీల్దార్‌గా నియమించారు. ప్రజలకు, రైతులకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అనంతరం వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డీటీ గురురాజారావు, ఆర్ఐ జనార్ధన్, వీఆర్వోలు భీమన్నగౌడ్, భీమయ్య, ఆనంద్, నరసప్ప, ప్రభాకర్, నగేష్, విజయశ్రీ, పుష్పలత, హరిత, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో అభివృద్ధి మొదలైంది: ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.



**ఆదోని జూన్ 17 ప్రభాతవార్త :** ఆదోనిలో అభివృద్ధి మొదలైందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. మంగళవారం ఆదోని పట్టణంలో బాలికల సాంఘిక సంక్షేమ హాస్టలను మరమ్మత్తులు చేసి ఎమ్మెల్యే పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాంఘిక సంక్షేమ హాస్టల్లో నెలకొన్న సమస్యలపై దృష్టి సాధించి హాస్టల్లో విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించేటువంటి ప్రయత్నంలో భాగంగా ఆదోని బాలికల కళాశాల సాంఘిక సంక్షేమ హాస్టలకు 36 లక్షల రూపాయలతో మరమ్మత్తులు చేయించామని, బాలుర సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు దాదాపు 32 లక్షల రూపాయలు తో అభివృద్ధి కార్యక్రమాలను చేయించామని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి తెలియజేశారు. గత ప్రభుత్వము అనేక సంవత్సరాలుగా సాంఘిక సంక్షేమ హాస్టలను నిర్లక్ష్యానికి గురి చేశాయని ప్రభుత్వం రాగానే సాంఘిక సంక్షేమ హాస్టలను అభివృద్ధిలోకి తీసుకువచ్చి విద్యార్థులకు అవసరమైనటువంటి మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. మేము మరమ్మత్తులు చేసిన అనంతరం 150 మందితో ఉన్న హాస్టల్లో ఇప్పుడు దాదాపు 200 మంది విద్యార్థులకు అవసరమైనటువంటి వస్తువులు కల్పించామని ఈ హాస్టల్ లో ఎంతో అందంగా తయారు చేశామని వెంటనే ఈ హాస్టల్లో అడ్మిషన్లు తీసుకొని బాగా చదువుకొనీ అభివృద్ధి లోకి రావలసిందిగా ఎమ్మెల్యే కోరారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత మంత్రులతో మాట్లాడి,అధికారులతో మాట్లాడి, అసెంబ్లీ లో మాట్లాడి ఒక్క ఆదోనిలోనే సాంఘిక సంక్షేమ హాస్టళ్లకు దాదాపు ఒక కోటి 15 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని మున్సిపల్ చైర్ పర్సన్ లోకేశ్వరి , ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు ,వార్డెన్లు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకాన్ని జీర్ణించుకోలేని జగన్ - ఎమ్మెల్యే గిత్తా



**నందికొట్కూరు,జూన్ 17,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయడాన్ని వై.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి జీర్ణించుకోలేక అసత్యపు ప్రచారానికి పాల్పడుతున్నాడని నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం స్థానిక మార్కెట్‌యార్డులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు జగన్ పాలనలో అభివృద్ధి కుంటుపడి ఆరచకాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని టిడిపి అధినేత చంద్రబాబుపై నమ్మకంతో ఓటర్లు అఖండ మెజార్టీ ఇచ్చారని, ఎన్నికలలో ఇచ్చిన హామీలను రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గతంలో జగన్‌మోహాన్‌రెడ్డి అమ్మఒడి పేరుతో ఇంటిలో ఒక్కరికే ఇచ్చారని అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంటిలో ఎంత మంది విద్యార్థులు ఉంటే అంత మందికి తల్లికి వందనం డబ్బులు తల్లుల ఖాతాలలో జమచేయడంతో వారి ఆనందాన్ని చూచి జగన్ జీర్ణించుకోలేక తన రోత పత్రికలో ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా 1వ, 10వ తరతి పిల్లలకు నిభంధనల పేరుతో తల్లికి వందనం పడలేదని విషప్రచారం చేస్తున్నాడని, దీనిపై ప్రభుత్వం అందరికి తల్లికి వందనం అందేలా చర్యలు తీసుకునేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ప్రణాళిక తయారు చేసి సిద్ధంగా ఉన్నారని అర్హులైన వారందరికి తల్లికి వందనం అందుతుందని ఆయన తెలిపారు. తల్లికే గౌరవం ఇవ్వని జగన్ తల్లికి వందనం పథకాన్ని విమర్శించడం ఆయనకే చెల్లిందన్నారు. అమ్మఒడి పథకం కేవలం 42 లక్షల మందికే ఆనాడు జగన్ ఇచ్చాడని, అలాగే నాణ్యతలేని స్కూల్ యూనిఫాం ఇవ్వడంతో అవి ఆరు నెలలకే పోయాయన్నారు. నిరంతరం ప్రజా సంక్షేమ కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మొల్ల జాకీర్ హుస్సేన్, బాస్కర్‌రెడ్డి, టిడిపి నాయకులు కడియం వెంకటేశ్వర్లు, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, న్యాయవాది జాకీర్ హుస్సేన్, బ్రహ్మయ్యచారి, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం పుస్తకావిష్కరణ



**తుగ్గలి,జూన్ 17, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన తుగ్గలిలో మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి గృహంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన వైఫల్యాలపై వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచురించిన జగన్ అంటే నమ్మకం...చంద్రబాబు అంటే మోసం పుస్తకాన్ని వైసిపి ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు కార్యకర్తలతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అట్లా గోపాల్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యాక్షులు జిట్టా నగేష్‌యాదవ్, జడ్పీటిసి పులికొండనాయక్,ఎంపిపి గౌరవ సలహాదారుడు హనుమంతు మాట్లాడుతు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా చంద్రబాబు చేస్తున్న మోసాలు ఆరాచకాలను వివరిస్తూ పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. వై.ఎస్.జగన్ సి.ఎం.గా ఉన్నప్పుడు మేనిఫెస్టోను పక్కాగా అమలు చేశారని,మధ్యవర్తులు, అవినీతికి ఆస్కారం ఇవ్వకుండా ఐదేళ్ళలో ఏకంగా రూ.2.81లక్షల కోట్లు ప్రజలకు లబ్ది చేకూర్చామన్నారు. చంద్రబాబు గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఎలాగైతే ప్రజలను మోసం చేశారో ఇప్పుడు కూడా మోసం చేస్తున్నారని వారు తెలిపారు. సమస్యలను ప్రతిపక్షాలు లేవనెత్తితే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, ఏడాదిగా ఇదే తీరు అవలంభిస్తున్నారని వారు తెలిపారు. ఎన్నికలలో చంద్రబాబు సూపర్ సిక్స్‌తో పాటు 143 హామీలు ఇచ్చారని, కేవలం సూపర్ సిక్స్ పథకాల కోసం ఏటా రూ.81 వేల కోట్లు వెచ్చించాల్సి ఉండగాఆ ఏడాదిగా ఒక్క సూపర్ సిక్స్ హామీని కూడా అము చేయలేదన్నారు. తల్లికి వందనం 67 లక్షల మందికి అని చెబుతున్న కేవలం 37లక్షల 70 వేల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవచ ఎస్టీ,ఎస్సీ,బీసి మహిళలకు 50 ఏళ్ళకే పించన్ ఇవ్వఏదన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, సుధాకర్‌రెడ్డి, గుంత రఘు,గోవిందరాజులు, గంగాధర్, బాలకృష్ణ, ఈశ్వర్‌రెడ్డి,రంజాన్,రాళ్ళసుంకన్న,రామునాయక్,మిద్దె తాండ కృష్ణ నాయక్,మధు తదితరులు పాల్గొన్నారు.

# రాయల్ చెరువు నుండి సాగునీరు విడుదల..!

**: చెరువు అభివృద్ధికి కృషి చేస్తాం**



**పెద్దకడబూరు జూన్ 17 ప్రభాతవార్త**

మండల పరిధిలో చిన్న తుంబలం గ్రామంలో ఉన్న రాయల్ చెరువు నుండి సాగునీరును టిడిపి నేతలు రమాకాంత్ రెడ్డి రామకృష్ణారెడ్డి బసలదొడ్డి ఈరన్నలు మంగళవారం సాయంత్రం విడుదల చేశారు చెరువు పై పూజలు చేసి నీటిని దిగువ కాలువకు వదిలారు అనంతరము చెరువును పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న తుంబలం చెరువు కింద ఉన్న 9 గ్రామాల రైతులకు వరం లాంటిదని చెరువు నీటి ద్వారా దాదాపు 950 ఎకరాలకు నీరందుతుందన్నారు ఈ నీటిని రైతులు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు చెరువు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘం అధ్యక్షులు నారాయణ మేస్త్రి ఓబులేష్ స్థానిక టిడిపి నాయకులు వీరేష్ గౌడ్ నరసింహులు నరసప్ప చంద్ర హనుమంతు చిన్న మాహదేవ బద్రి శివ తదితరులు పాల్గొన్నారు

# కడివేళ్లలో పొలం పిలుస్తోంది




**ఎమ్మిగనూరు.జూన్17 ప్రభాతవార్త :**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని మంగళవారం కడివేళ్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాని కౌలుచేసుకునే ప్రతి రైతు కూడా క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డ్స్ విధిగా తీసుకోవాలి..ఈరోజు ఎమ్మిగనూరు మండలంలోని కడివెల్ల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. రైతులతో మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు వ్యవసాయ సలహాలు సూచనలు అందజేయడంతో పాటు ప్రత్తి పంటలో రసం పీల్చే పురుగుల మీద నివారించాలంటే ముందుగా జిగురు అట్టలు పంటలో 20 నుంచి 30న పెట్టుకుంటే రసం పీల్చే పురుగులు నివారణ చేసుకోవచ్చుని అదేవిధంగా ఎరువుల మీద రైతులకు అవగాహన ఉండాలని కాంప్లెక్స్ చెరువులో ఆఖరి దగ్గర మాత్రమే వేసుకోవాలి పై పాటుగా పొటాష్ మరియు యూరియా మాత్రమే వేసుకుంటే సరిపోతుంది. అలాగే కౌలుచేసుకునే ప్రతి రైతు కూడా సిసిఆర్సి కార్డ్స్( క్రాప్ కల్టివేషన్ రైట్స్ కార్డ్) తీసుకుంటే పంట నమోదు చేయడంతో పాటు విత్తనాలు ఎరువులు మరియు అకాల వర్షం లో ఏమైనా పంటలు దెబ్బతింటే పంట నష్ట పరిహారం మరియు ఇన్సూరెన్స్ వర్తిస్తుంది కావున రైతుల దీన్ని దృష్టిలో పెట్టుకొని క్రాప్ కల్టివేషన్ రేట్స్ కార్డ్స్ తీసుకోవాలని రైతులు కోరడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ కాద్రి. గ్రామ సర్పంచ్ రంగస్వామి. ఏఈఓ నరసింహ, వినోద్, రసూల్ , సోమన్న, శ్రీనిధి. రైతులు పాల్గొన్నారు

# అక్రమ మద్యం సరఫరాను కట్టడి చేస్తాం

**- ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు**

**- ఆదోని ఎక్సైజ్ ఎస్.కె.జె. సీఐ సైదుల్**




**ఆదోనిలీగల్, జూన్17, ప్రభాతవార్త;**

అక్రమ మద్యం సరఫరాను పూర్తిస్థాయిలో కట్టడి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యం, నాటుసారా సరఫరా చేసినా, అమ్మినా అలాంటి వారిపై కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని, ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆదోని ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె. సైదుల్ పేర్కొన్నారు. మంగళవారం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ఆదోని ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గువ్వమ్మ సందు కొండల్లో నాటుసారాకు ఉపయోగించే 270 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు చెప్పారు. అలాగే 7 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆదోనిలోని వాల్మీకి నగర్‌కు చెందిన జగ్గాపురం ఈరన్న అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామన్నారు. కోసిగి మండలం ఆర్లబండ గ్రామానికి చెందిన వందగల్లు ఈరేష్ అనే వ్యక్తిని, పెద్దతుంబళం గ్రామానికి కర్ణాటక మద్యం సరఫరా చేస్తుండగా పెద్దతుంబళం గ్రామ శివారులో అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామన్నారు. అతని వద్ద నుంచి 4 కర్ణాటక మద్యం బాక్సులు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని, రిమాండ్‌కు తరలించామన్నారు. ఎప్పటికప్పుడు అక్రమ మద్యం సరఫరా గాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంతటివారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.